నాణ్యమైన విద్యే లక్ష్యం

- త్వరలో మెస్ చార్జీలు పెంపు
- ఉచితంగా కేజీ టూ పీజీ విద్య
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, సామగ్రి అందిస్తున్న మంత్రి హరీశ్‌రావు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పేద విద్యార్థులకు కేజీ టూ పీజీ ఉచితమైన నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా విరివిగా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని కేసీఆర్ నగర్‌లో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను మంత్రి ప్రారంభించారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 19 బీసీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో 8వేల మంది విద్యార్థులు విద్యనభ్యసించగా, నేడు 294 బీసీ గురుకులాల్లో 1,65,000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్ని సొసైటీల రెసిడెన్షియల్ స్కూళ్లు 298 ఉండగా, ప్రస్తుతం 1004 ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.375 కోట్ల బడ్జెట్ కేటాయించగా, ఈ సంవత్సరం రూ.3800 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. త్వరలోనే అన్ని గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ లా, పీజీ కాలేజీలను నిర్వహిస్తున్న విధంగానే త్వరలో బీసీ రెసిడెన్షియల్ లా, పీజీ కాలేజీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సిద్దిపేట ప్రాంతంలో త్వరలో మరో బీసీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యను, ఆహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ, టీఎస్ఎంజేపీ బీసీ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ మల్లయ్య భట్టు, అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సరోజన, ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్‌సీఓ ప్రభాకర్, డీసీఓ శోభారాణి, ప్రిన్సిపాల్స్ లక్ష్మీదేవి, శారద, సునీత, అవనిరెడ్డి, ప్రజాప్రతినిధులు రాజనర్సు, వేణుగోపాల్‌రెడ్డి, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం విద్యుత్‌ను అందిస్తున్నాం

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని 2వ వార్డులో కెమిస్ట్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సిద్దిపేటలో అన్ని కులాలను గౌరవించి భవనాలు కట్టించామన్నారు. 15 సంవత్సరాల క్రితం ఎల్ఐసీ ఏజెంట్లకు, 10 సంవత్సరాల క్రితం ఆర్ఎంపీలకు ఇలా అన్ని సంఘాలకు భవనాలను కట్టించామన్నారు. ఎక్కడ చిన్న అవకాశం దొరికినా ప్రజలకు సేవ చేయడానికే ముందుకు సాగుతున్నామన్నారు. డ్రగ్గిస్టులు తెలంగాణ ఉద్యమంలో తీవ్రంగా శ్రమించారన్నారు. అదే విధంగా మెదక్, సంగారెడ్డిల్లో కెమిస్ట్, డ్రగ్గిస్టుల సంక్షేమ భవనానికి స్థలం రెడీ చేసుకుంటే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర విద్యుత్ అందడంలో తీవ్ర జాప్యం జరిగేదని, కాని నేడు జనరేటర్లతో పని లేకుండా నిరంతరం విద్యుత్ అందిస్తున్నామన్నారు.

మంత్రి పరామర్శ

చిన్నకోడూరు(సిద్దిపేట): ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన అష్టావధాని, వాస్తు జ్యోతిష్యులు అష్టకాల నరసింహరామశర్మ కుటుంబాన్ని బుధవారం మంత్రి హరీశ్‌రావు పరామర్శించారు. ఈ


భూమిపూజ చేస్తున్న మంత్రి హరీశ్‌రావు

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అనంతసాగర్ సరస్వతీ క్షేత్రం సమీపంలో అష్టకాల కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. భావి తరానికి అష్టకాల జీవిత చరిత్ర మార్గదర్శకం కావాలన్నారు.

సమన్వయంతో సత్ఫలితాలు

సిద్దిపేటజోన్: సమన్వయంతో సత్ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని, ప్రజాసేవలో ప్రజాప్రతినిధులు ముందుండాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి నంగునూర్ మండల అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా అభివృద్ధి పనులపై ఆరా తీశారు. పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. బీపీ, షుగర్ ఉన్న ప్రజలకు ఇంటింటికీ తిరిగి మందులు ఇవ్వాలన్నారు. కంటి వెలుగులో అందరూ భాగస్వామ్యం కావాలని సూచించారు.

సమాచార హక్కు చట్టం సామాన్యులకు వరం

సీసీఆర్ సంస్థ సెంట్రల్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్

కొండపాక(గజ్వేల్): సమాచార హక్కు చట్టం సామాన్యులకు వరమని సీసీఆర్ సంస్థ సెంట్రల్ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ అన్నారు. సమాచార హక్కు చట్టంలో సీసీఆర్ సంస్థ చేసిన దరఖాస్తు మేరకు కొండపాక మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రికార్డుల ద్వారా సేకరించిన సమాచారాన్ని పైఅధికారులకు నివేదిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 3 గ్రామ పంచాయతీల్లో రికార్డులను తనిఖీ చేశామన్నారు. రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకతలు లోపించకుండా సీసీఆర్ సంస్థ తనిఖీలు చేపట్టిందన్నారు. సమాచార హక్కు చట్టం సామాన్యులకు అం


తహసీల్దార్ కార్యాలయం వద్ద శ్రీనివాస్, తదితరులు

దుబాటులోకి వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుండ్ల రామచంద్రం, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సాజిద్‌పాషా, సభ్యులు రాజు, సురేందర్ రెడ్డి, ఇల్యానుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేటరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు రెండో విడత పథకాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలోని శిబిరాన్ని డీపీఓ సందర్శించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, ఎంపీఓ శ్రీనివాస్, కార్యదర్శి కిషన్‌రావు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పిడిచెడ్ గ్రామంలో బుధవారం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, సర్పంచ్ మన్నె శిల్పఅశోక్, జెడ్పీటీసీ మల్లేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండ మధు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): కంటి వెలుగు కార్యాక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని 5వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని


సిద్దిపేటరూరల్: కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డీపీఓ దేవకీదేవి

వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్లు సందుల సురేశ్, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, కమిషనర్ రాజేంద్రకుమార్, మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రంలోని రైతు వేదికలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ తలారి కీర్తన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, పంచాయతీ కార్యదర్శి లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోడల్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరణ

సిద్దిపేటరూరల్: ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఈ నెల 21న నిర్వహించనున్న మోడల్ టెస్ట్‌కు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో ఎంపీపీ శ్రీదేవిరామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీదేవిరామచంద్రం మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించడం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టి ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పూర్ణచందర్, వెంకటస్వామి, వెంకట్‌రెడ్డి, నాయకులు సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి


జిమ్‌ను సందర్శిస్తున్న పాలకవర్గ సభ్యులు, కమిషనర్

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పలువురు పాలకవర్గ సభ్యులు సూచించారు. బుధవారం చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సందర్శించిన వారు ప్రతి రోజు ఉదయం వాకింగ్ చేసేవారు కట్టపై ఉన్న ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్లు పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, సందుల సురేశ్, మార్కెట్ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, నాయకులు ముస్త్యాల కిష్టయ్య, పచ్చిమడ్ల బాచి, కమిషనర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

పాడి అభివృద్ధికి ప్రభుత్వం కృషి


రైతులకు దాణా అందిస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని దౌలాపూర్ గ్రామంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి పశువులకు రాయితీ కల్పిస్తుందని, పాలకు కూడా ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. పశు వైద్యుల సలహాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేషంగౌడ్, వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ యాదిలక్ష్మి, ఎంపీటీసీ కవిత, కోఆప్షన్ సభ్యుడు ఏక్బాల్, పశువైద్యాధికారి శ్వేత, రైతులు పాల్గొన్నారు.

దుబ్బాక ఆస్పత్రిని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: దుబ్బాక 100 పడకల ఆస్పత్రిని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం ఆస్పత్రి అభివృద్ధిపై అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది కొరతతో పాటు సౌకర్యాలపై చర్చించారు. 100 పడకల ఆస్పత్రిగా రూపుదిద్దుకున్నాక ఈ ప్రాంతం నుంచే కాకుండా చుట్టూ పక్క జిల్లాల నుంచి వైద్యసేవల కోసం రోగులు వస్తుండడంతో తగు సిబ్బంది లేక ఇబ్బందిగా మారిందని, అవసరమైన పోస్టులు మంజూరు చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్‌సింగ్ విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడురోజుల క్రితమే ఆస్పత్రి సమస్యపై అసెంబ్లీలో చర్చించానన్నారు. సరిపడా వైద్యులు, సిబ్బంది, ఎక్విప్‌మెంట్స్ ఇవ్వాలని మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆస్పత్రికి మంజూరైన 5 పడకల డయాలసిస్ కేంద్రాన్ని త్వరలోనే మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకుందామన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆస్పత్రిని అభివృద్ధి చేసుకుందామన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, కౌన్సిలర్ దేవుని లలితచంద్రయ్య, కమిషనర్ గణేశ్‌రెడ్డి, తహసీల్దార్ సలీమియా, వైద్యులు తదితరులు ఉన్నారు.


ఆస్పత్రి అభివృద్ధిపై చర్చిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకరూరల్: మండలంలోని శిలాజీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటగిరి తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో రాంసింగ్, వెంకట్‌సింగ్, సుంకోజి ప్రవీణ్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

కొండపాక(గజ్వేల్): హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు అంకుగారి శశిధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జప్తినాచారం గ్రామంలో దాసరి భానుచందర్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర కార్నర్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విపరీతంగా నిధులు కేటాయిస్తున్నా తమవేనంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకోవడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమంటూ ధీమా వ్యక్తం చేశారు. గ్రామ యువకులు బీఆర్ఎస్ నుంచి ముస్త్యాల కరుణాకర్, రాకేశ్, అనిల్, కిషన్‌లు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి కుడిక్యాల రాములు, నాయకులు నరిసింహులు, నరేందర్, లింగం, మల్లేశం, హరికృష్ణ, భాస్కర్, రాజు పాల్గొన్నారు.

దళితబంధు పేరుతో మోసం

గజ్వేల్‌రూరల్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు పేరుతో దళితులను మోసం చేస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్‌గౌడ్ ఆరోపించారు. ప్రజాగోస–బీజేపీ


యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శశిధర్‌రెడ్డి

భరోసా పేరుతో బుధవారం గజ్వేల్ మండలం జాలిగామలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సురేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నాగరాజు, మహేష్, నవీన్, వినోద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

మర్కూక్(గజ్వేల్): యాదవుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాములపర్తి గ్రామంలో కురుమ, యాదవుల కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. గొల్ల, కురుమలకు రాయితీపై గొర్రెలను పంపిణీ చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు, నాయకులు కృష్ణ, గణేష్, సుధాకర్, శ్రీనివాస్‌గౌడ్, రాములు, చంద్రం, సాయిలు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

నంగునూరు(సిద్దిపేట): మహిళలు అన్ని రంగాల్లో ముందుంటే దేశం అభివృద్ధి చెందుతుందని ట్రైనీ కలెక్టర్, నంగునూరు ఎంపీడీఓ ఫైజా అహ్మద్ అన్నారు. రాజగోపాల్‌పేటలో బుధవారం డ్వాక్రా మహిళా గ్రూపు సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు, వైద్య సిబ్బంది మహిళల సహకారం తీసుకొని సమష్టిగా పని చేస్తే కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. అధునాతన పరికరాలతో పరీక్షలు నిర్వహిస్తున్నందున శస్త్ర చికిత్స అవసరం ఉంటే వెంటనే గుర్తించవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేంద్ర, వైద్యాధికారి ప్రవీణ్‌నాయక్, ఇన్‌చార్జి ఎంపీడీఓ వేణుగోపాల్, కమాల్‌షరీఫ్, చందు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఫైజా అహ్మద్

మహాశివరాత్రి జాతరకు పోలీస్ బందోబస్తు

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో జరిగే మహా శివరాత్రి జాతరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఏసీపీ సతీశ్ తెలిపారు. బుధవారం జాతర ఏర్పాట్లను సీఐ ఎర్రల కిరణ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాలని సూచించారు. ఆలయ ఆవరణలోకి వాహనాలు రాకుండా బ్రిడ్జి బయటనే పార్కింగ్ ఏర్పాటు చేసి అక్కడే నియంత్రించాలన్నారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు క్యూలైన్లలో ఇబ్బంది కలగకుండా వలంటీర్లను ఏర్పాటు చేసి వారి సేవలను తీసుకోవాలన్నారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వీరి వెంట సర్పంచ్ దేవసాని సుశీల, నర్సింహరెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, మాడిశెట్టి శ్రీధర్ తదితరులు ఉన్నారు.


జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ సతీశ్

క్లుప్తంగా

పెరటి కోళ్ల పెంపకంతో లాభాలు


కోడిపిల్లలను పంపిణీ చేస్తున్న అధికారులు

నంగునూరు(సిద్దిపేట): ప్రభుత్వం సబ్సిడీపై అందించే పెరటి కోళ్లతో రైతులు అధిక లాభాలు గడించవచ్చని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జగత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఖాత, సిద్ధన్నపేట తదితర గ్రామాల్లో సబ్సిడీపై కోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ.. మండలంలో 135 మంది రైతులకు సబ్సిడీపై 25 పెరటి కోళ్లను అందజేశామన్నారు. సంవత్సరానికి 170 గుడ్లు పెడుతోందని, దీంతో అధిక లాభాలు గడించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి వేణుగోపాల్ మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ దేశమంత రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ తిరుపతి, రాజు, పాషా, నరేశ్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ‘డబుల్’ ఇళ్లు కేటాయించాలి

హుస్నాబాద్‌రూరల్: అర్హులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. లబ్ధిదారుల జాబితాలో అర్హుల పేర్లను చేర్చకుండా అనర్హులను జాబితాలో చేర్చి పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అధికారులు రెండు మార్లు సర్వే చేసిన సరైన పేదలను జాబితాలో చేర్చలేదన్నారు. నాయకుల ఒత్తిడి మేరకు సర్వే చేసినట్లు ఉందని దీనిని రద్దు చేసి మరో మారు సర్వే చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గడిపె మల్లేశ్, కొయ్యడ కొమురయ్య, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి


పనులను పరిశీలిస్తున్న పాలకవర్గ సభ్యులు, కమిషనర్


చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లో చేపడుతున్న మున్సిపల్ కార్యాలయం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని పలువురు పాలకవర్గ సభ్యులు అధికారులకు సూచించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్‌తో కలిసి పనులను పరిశీలించారు. కార్యాలయాన్ని త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్లు పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, ఆడెపు నరేందర్, సందుల సురేశ్, మార్కెట్ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానం


మంత్రి హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్‌లో 19న జరిగే శివాజీ విగ్రహ ఆవిష్కరణకు రావాలని కోరుతూ బుధవారం జగదేవ్‌పూర్ శివాజీ యూత్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావును కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. అలాగే ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, నాచారం డైరెక్టర్ నాగరాజు, శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

తరగతిలోనే దేశ భవిష్యత్


ఉపాధ్యాయులతో విద్యార్థులు

దుబ్బాక: తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మాణమవుతుందని వడ్డేపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం చంద్రయ్య అన్నారు. బుధవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నరసింహరావు, తులసీదాస్ తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **సీపీ శ్వేతను కలిసిన భూంపల్లి ఎస్ఐ**

సిద్దిపేటకమాన్: భూంపల్లి ఎస్‌హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన గంగరాజు పోలీసు కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సీపీ శ్వేత, అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్‌ను బుధవారం కలిశారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు భంగం కలగకుండా విధులు నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సీపీ ఎస్ఐకి సూచించారు.

◆ **వ్యవసాయరంగానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి**

బెజ్జంకి(సిద్దిపేట): వ్యవసాయరంగానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దోనె అశోక్ డిమాండ్ చేశారు. బెజ్జంకి ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏడీకి విద్యుత్ నిరంతర సరఫరా కోసం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంగ రవి, మహేశ్, శ్రీను, వెంకటేశం, రవికుమార్‌గుప్తా, రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **పంతులు సేవలు మరువలేనివి**

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ దివంగత సర్పంచ్, జగదేవ్‌పూర్ గాంధీ నరసింహరామయ్య పంతులు 18వ వర్ధంతిని బుధవారం ఏఎన్నార్ పీపుల్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఏఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, ఎంపీపీ బాలేషంగౌడ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, ఎంపీటీసీ కవిత, ఉపాధ్యాయులు శంకర్, శ్రీనివాస్‌రావు, ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా పొన్నాల జన్మదిన వేడుకలు**

చేర్యాల(సిద్దిపేట): మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అది శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి వకుళాభరణం నర్సయ్యపంతులు, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా అగ్నిగుండ ప్రవేశం**

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని బెక్కల్ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం భద్రకాళీ పూజ, అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ చైర్మన్ లింగారెడ్డి ఆధ్వర్యంలో భద్రకాళీ పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అగ్ని గుండాలు దాటారు.

◆ **ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించాలి**

బెజ్జంకి(సిద్దిపేట): బ్యాంకుల్లో లావాదేవీలను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ వెంకటేశ్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆదేశానుసారం నాబార్డ్ ఆర్థిక సాయంతో కేడీసీసీ బ్యాంక్ బెజ్జంకి శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గుగ్గిళ్లలో డిజిటల్ లిటరసీ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు, యూపీఐ, నెట్ బ్యాంకింగ్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ దేవరాజు, సర్పంచ్ సీతాలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **ప్రభుత్వ మోసాలను ఎండగడుతాం**

దుబ్బాక: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసాలను ఎండగడుతామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. భారత్ జోడోయాత్రలో భాగంగా బుధవారం రాయపోల్ మండలం చౌదర్‌పాలెం గ్రామంలో యాత్రను ప్రారంభించారు. మండలంలోని లింగారెడ్డిపల్లి, క్రిష్ణసాగర్, చిన్నమాసాన్ పల్లిలో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కనకయ్య యాదవ్, నాయకులు నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, యాదగిరి, జనార్దన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కిష్టారెడ్డి తదితరులున్నారు.

◆ **టీఎస్‌యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి**

వర్గల్(గజ్వేల్): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరచిన అభ్యర్థి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జ్ఞానమంజరి ఉపాధ్యాయులను కోరారు. బుధవారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వర్గల్, ములుగు మండలాల్లో ఆమె పర్యటించారు. వర్గల్ కేజీబీవీ, జూనియర్ కళాశాల, గౌరారం, ములుగు, క్షీరసాగర్ ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రావు, చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్‌వలి అహ్మద్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

◆ **అనంతగిరిపల్లిలో పశువైద్య శిబిరం**

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం అనంతగిరిపల్లిలో బుధవారం పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ సంయుక్తంగా నిర్వహించిన పశువైద్య శిబిరం విజయవంతమైంది. డాక్టర్ సృజన ఆధ్వర్యంలో 60 పశువులకు వైద్య పరీక్షలు, చికిత్సలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ రాంజీ, గజ్వేల్ ఏడీ డాక్టర్ రమేశ్‌బాబు, సర్పంచ్ సునీతారమణారెడ్డి, పశువైద్య బృందం పాల్గొన్నారు.

◆ **ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల పరిశీలన**

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు మీర్జాపూర్‌లో బుధవారం ఎంపీపీ లకావత్ మానసతో కలిసి రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. వీరి వెంట సర్పంచ్ తరాల లత తదితరులు ఉన్నారు.